ఐస్‌క్రీమ్ హౌస్ ప్రారంభం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో 22వ వార్డులో ఎస్‌ఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్ ఎదురుగా నూతనంగా ది ఐస్‌క్రీమ్ హౌస్‌షాపును గురువారం మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యమైన, రుచి కరమైన అతి తక్కువధరలకు ఐస్‌క్రీమ్‌లు లభిస్తాయన్నారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల మోహన్‌రెడ్డి, అమీనా ఫర్వీను, జి జీఆర్ఆర్ ప్రసాద్, ఆలిండియా వైస్‌ప్రెసిడెంట్, సేల్స్‌మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు నల్లొండ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడుగా మండలంలోని నేతాపురం గ్రామానికి చెందిన కత్తి యాదగిరిరెడ్డిని నియమించారు. గురువారం ఈనియామక పత్రాన్ని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కత్తి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వివిధ మండలాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు ఎన్నికైన వారు తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షుడుగా పాశం నాగార్జున రెడ్డిని, పెద్దవూర మండల అధ్యక్షుడుగా అలుగుల యశ్వంత్ రెడ్డిని, గుర్రంపోడు మండల అధ్యక్షుడుగా షేక్ ఇర్ఫాన్‌లకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

అంబేద్కర్ పై అనుచిత మాటలను ఉపసంహరించుకోవాలి

- 29, 30వతేదీల్లో జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డికొమురయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా, మండల కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్‌షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదన్నారు. అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29 తేదీన జిల్లా కేంద్రంలో 30 తేదీన మండల, పట్టణ కేంద్రాలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అమిత్‌షా వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తీయడమేనని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించలేదన్నారు. అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా మండల కేంద్రాలలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు వామపక్ష పార్టీల శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం, పీ నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, ఏ.శంకరయ్య, ఎం.రవి నాయక్, ఎం.గౌతంరెడ్డి, ఆర్.వెంకన్న, ఆర్.శ్రీనివాస్, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, పెంజర్ల సైదులు, చంద్రమౌళి, సిహెచ్.బయన్న సిహెచ్ మల్లయ్య, జిట్టా సరోజ,మండల కార్యదర్శులు నల్లా వెంకటయ్య, అవత సైదులు, నలపరాజు సైదులు, నాగరాజు, లూర్దు మారయ్య, కానుగు లింగస్వామి, భిక్షం సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య, రవినాయక్, కత్తుల లింగస్వామి పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణంలో చెరుపల్లి శ్రీనివాస్-అనిత కుమార్తె వివాహానికి తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర డెవలప్‌మెంట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, ఎండి జహంగీర్, ముదిరెడ్డిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నవతెలంగాణ బృందం బి.ఉపెందర్‌రెడ్డి, యం.డీ సాదత్‌అలీ, పంచలింగం, గిరిబాబు, పుష్పలత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, పాత్రికేయులు విచ్చేసి నూతన వధూవరుల ఆశీర్వదించారు.

రేపటి నుంచి యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

- నల్లగొండలోని లక్ష్మీగార్డెన్స్‌లో మూడు రోజులపాటు నిర్వహణ
- టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 28 నుంచి 30 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్‌లో టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహించనున్నట్లు సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో విద్యారంగంలో అసమానతలు, అంతరాలు లేకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలుతీర్మాణాలు చేయనున్నట్లు వివరించారు. గురువారం మిర్యాలగూడ పట్టన కార్యాలయం టీచర్స్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభలో తొలిరోజు సుమారు 7వేల మంది ఉపాధ్యాయులతో బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతంపై ప్రధానంగా చర్చించనున్నామన్నారు. టీచర్లను బోధనకే వినియోగించాలని, ప్రభుత్వ విద్యారంగంలో లోపాలను చర్చించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తాం అన్నారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాసరెడ్డి, ఎ.చినవెంకన్న, పెన్షనర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎల్.అరుణ, వివిధ మండల బాధ్యులు పి.సత్యనారాయణ, కె.మధుసూదన్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మూడవత్ జగన్ డిమాండ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న మిర్యాలగూడ నారాయణ కాలేజ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కళాశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రిస్మస్ సెలవులు ఇచ్చినా కూడా వ్యతిరేకంగా సెలువ రోజు కూడా కళాశాల నడుపుతున్న నారాయణ కాలేజీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇష్టానుసారంగా ఫీజులు తీసుకొని, విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ విద్యార్థులను ఇష్టం వచ్చినట్టుగా కొట్టడం ఇదేంటి అని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులతో వాదనకు దిగుతున్నారని ఆరోపించారు. తక్షణమే నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడుతున్న నారాయణ జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి నుమాన్, తరుణ్, బురాన్, ప్రేమ్, కార్తీక్, సైదులు, మనోహర్, పవన్, ఉపేందర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన లింగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జున సాగర్ నియో జకవర్గం పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన రావుల వేణు గోపాల్, యాదమ్మ కుమార్తె సుధారాణి, ఆంజనే యులు వివాహ వేడుకలు నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం అల్వాల ఎక్స్ రోడ్డు శుభం పంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి గురువారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ నాయకులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల పక్షాన పోరాడేందుకు నిర్మితమైన సీపీఐ



- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మునుగోడు

పీడిత ప్రజలపక్షంగా రైతు కార్మిక వర్గపక్షపాతిగా నిలబడి అసమాన త్యాగాలతో సీపీఐ నిర్మితమైనదని ఆపార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.గురువారం సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మునుగోడులో మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్యం పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుం దన్నారు. 100 సంవత్సరాల సిపిఐ సుదీర్ఘ ప్రయాణం డిసెంబర్ 30న నల్లగొండలో శత వార్షికోత్సవాల సభని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. దీనికి కమ్యూనిస్టులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గురి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు , సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురిగి చలపతి, బి లాలు, మండల సహాయ కార్యదర్శి బండమీది యాదయ్య, మందుల పాండు, మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు, శంకర్, ఎండి జానీ మియా గోస్కొండ కృష్ణయ్య సీనియర్ నాయకులు బీసం ముత్తయ్య , కురుమూర్తి ముత్తయ్య , సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన త్యాగాల చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. చండూరు మండలంలో గుండ్రపల్లి ఎక్స్ రోడ్డు వద్ద అన్న పార్టీ అరుణ పతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్‌తో కలిసి రామలింగయ్య ఎగరవేశారు. అనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకటేశం, సిహెచ్ ఉషయ్య గంట రమేష్, ఇరిగి సంజీవ, గడ్డం నవీన్,. చీకటిమూడి యాదయ్య బాలరాజు, పరమేష్, నాగరాజు, శివర్ల లింగస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : పీడిత ప్రజలపక్షంగా రైతు కార్మిక వర్గపక్షపాతిగా నిలబడి అసమాన త్యాగాలతో సీపీఐ నిర్మితమైనదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం సత్యం మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్యం పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులన్నారు. 100 సంవత్సరాల సీపీఐ సుదీర్ఘ ప్రయాణం డిసెంబర్ 30న నల్లగొండలో శత వార్షికోత్సవాల సభను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, దీన్ని కమ్యూనిస్టులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీరస్వామి, బి.నర్సింహ, రమేశ్, లెనిన్, ముత్యాలు, రమ, సుజాత, ప్రద్యుమ్నారెడ్డి, యూసుఫ్, జమీల్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 8, 9, 10 తేదీల్లో జగిత్యాల పట్టణంలో ఉమెన్స్ విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీల్లో, అదేవిధంగా 13, 14, 15తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగిన సీనియర్ మెన్స్ విభాగంలో మిర్యాలగూడకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అమరావతి సైదులు గురువారం తెలిపారు. నల్లగొండ జిల్లా ఉమెన్స్ జట్టులో ప్రతిభ కనబరిచిన వెన్నెల, తేజశ్రీలు, పురుషుల విభాగంలో చిర్ర మల్లేష్, కొరుపోలు రవిలను బేస్‌బాల్ అసోసియేషన్ తెలంగాణ సెలక్షన్స్ కమిటీ వారు జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 26 నుంచి 80 వరకు పంజాబ్ రాష్ట్రంలోని సంగూరు జిల్లాలో జరిగే 37వ సీనియర్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో తెలంగాణా రాష్ట్రం నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించారు. బేస్‌బాల్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్వేతకు, తెలంగాణ ట్రెజరర్ చిన్ని కృష్ణకు, పాశం నరసింహారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 17వ రోజు సమ్మెలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు అరటి పండ్లు అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొలుగురు కృష్ణ బొమ్మగోని రాజు మాట్లాడారు.ఏండ్లుగా కష్టపడి చదివినా 20 ఏండ్లు సర్వేస్ ఇచ్చినా ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతాభావంలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సేవలను గుర్తించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు మద్దతుగా ధర్మా టీచర్స్ యునియన్ ప్రధాన కార్యదర్శి నగేష్‌మహారాజ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు గుమ్మల మంజుల, ముఖ్య సలహాదారులు ఎం నీలాంబరి, వసంత, యాదయ్య, చందపాక నాగరాజు, వెంకటకృష్ణ, చేపూరి పుష్పలత, నాగభూషణాచారి, రాజేంద్రప్రసాద్, బి.సైదులు, మొయిజ్‌ఖాన్, భిక్షం, చంద్రమౌళి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటేష్ నియామకమయ్యారు.బుధవారం ఢిల్లీలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఇటీవల యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్రస్థాయిలో ఆన్లైన్‌లో ఎన్నికలు నిర్వహించాగా ఓట్లు సాధించడంలో మూడో స్థానంలో నిలబడడంతో ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ జాతీయ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మిట్టపల్లి వెంకటేష్ గతంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమ వుతుందని చెప్పారు. తన నియమాకానికి సహకరించిన ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు అజహర్, ఎం ఏ సలీం,సిద్దు నాయక్, ఇమ్రాన్, పర్వేజ్,స్నేహితులు గుడిపాటి నవీన్, గాందే రాము, వరుణ్ హర్షం వ్యక్తం చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోదరుడి కుమార్తె వేముల అరణ్య, సోదరి కుమారుడు వంటెపాక రాజేంద్రప్రసాద్ వివాహ వేడుక గురువారం పట్టణంలోని శ్రీనివాస కల్యాణమండపంలో ఘనంగా జరిగింది.నూతన వధూవరులను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మెన్ నేతి విద్యాసాగర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, నాయకులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, కొన్ రెడ్డి గిరి, అయితే గోని వెంకటయ్య, ఇస్కల్ల మహేందర్, జక్కల అంజయ్య, మాధగోని నరసింహ, ఈద మారయ్య, కర్నాటి అంజయ్య, జిల్లా బాలకృష్ణ, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

నవతెలంగాణ-చండూరు

స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం 33వ మండల మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లిపడిదాత చిలుకూరి రామ్మూర్తి గురుస్వామిలి (18వ పడి)లి అన్నదాత గంగిశెట్టి మారయ్య అండ్ సన్స్, పంచామృతం దాత గంట విజయ్ ముదిరాజ్ స్వామి, భజన బృందం దాతలు గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్ స్వామి, అలంకరణ దాత ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్, సన్ షైన్ పాఠశాల యజమాని కోడి వెంకన్న,సుష్మ దంపతులు, స్వాములకు నిత్య అన్నదాత బొబ్బల వెంకటరామ్ రెడ్డి గణపతి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. పడిదాత చిలుకూరి రామ్మూర్తి తో పాటు పాల్వాయి శ్రవణ్‌కుమార్‌రెడ్డిని ఇతర దాతలను గురుస్వాములు ఘనంగా సత్కరించారు. పడిపూజ మహోత్సవం తంత్రి గురుస్వామి ప్రదీప్, గురుస్వామి రాపోలు విగ్నేష్ చేత నిర్వహించారు. గోవిందు యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చకుడు చిరివెళ్లి ప్రవీణ్ శర్మ, హరికిషన్ శర్మ అజయ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కరపత్రాల ప్రచురణకర్త కుర్ర రాజు, గురు స్వాములు కట్ట అంజయ్య, పులిపాటి ప్రసన్న, బొమ్మరబోయిన వెంకటేశం, కారింగు రామ్మూర్తి,రాపోలు సత్యనారాయణ, అయితరాజు మల్లేష్, రంగస్‌బాయ్,వెంకన్న, పన్నాల లింగయ్య, మంచుకొండ సంజయ్, కోయగూర అనిల్, నల్ల సత్యం, బొడ్డు సతీష్, పర్సనబోయిన రాజీవ్, కేసాని శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

29న బ్రాహ్మణ మహా సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఈనెల 29న హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరిగే బ్రాహ్మణ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవశర్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వినాయక స్వామి దేవాలయంలో జరిగిన అర్చక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రవీంద్రభారతిలో జరిగే సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖలు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిర్యాలగూడ సంఘం అధ్యక్షులుగా చిట్యాల శ్రీనివాస్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా బద్రివాద మహేష్‌శర్మ, ఉపాధ్యక్షులుగా కొడవగంటి సాయిబాబాశర్మ, భూక్యా సేవా, కోశాధికారిగా గొట్టేటి గాయ త్రివర్మశర్మ, ప్రచార కార్యదర్శిగా పంచాంగం శేషాచార్యులు, గౌరవ సలహదారులుగా ఉగ్రదండి హరిప్రసాద్‌శర్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పైడిమర్రి ప్రసాద్‌శర్మ, సురేష్‌శర్మ, లక్ష్మీనర్సయ్యశర్మ, భవన్నారాయణశర్మ, రామ్మూర్తి శర్మ, పద్మనాభశర్మ, వెంకటరమణశర్మ సక్కునాయక్, రామచంద్రు, సాంబయ్యశర్మ, రాజు శర్మ, చిట్యాల వెంకటరమణశర్మ, శశిధర్‌శర్మ, గూడూరు శ్రీనివాస్‌రావు, బోయినపల్లిన్ల రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మండల పూజ

- అభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-కట్టంగూర్

మండల కేంద్రంలోని శ్రీ సాయిమణికంఠ దేవాలయంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి 15వ మండల పూజ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం, అనంతరం శబరిమల ఆలయంలో మాదిరిగా పంబ ఆరట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, ఆలయ గురు స్వామి పూల గురుస్వామి, గాదగోని వెంకన్న గురు స్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు రాత్రి మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మెన్ మాజీ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఆలయ అధ్యక్షుడు పోగులనర్సింహ, ప్రధాన కార్యదర్శి పొట్టబత్తుల కృష్ణమూర్తి, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నూకసైదులు, అయ్యప్ప గురుస్వాములు కానుగు లక్ష్మీనారాయణ, కొంపెల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి :డీఎస్పీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని డిఎస్పీ రాజశేఖర్ రాజు కోరారు. గురువారం స్థానిక మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణం, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధులు నిర్వహణ, స్టేషన్ పరిధిలో జరిగిన నేరాల నివారణ చర్యలు అడిగి తెలుసుకున్నారు. కేసుల సత్వర పరిష్కార మార్గాలు, సూచించారు. అలాగే స్టేషన్ ఆవరణ లో మొక్కలు నాటారు. మిర్యాలగూడ టూ టౌన్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగర్జున, యస్ ఐ లు బి. రాంబాబు, డి.హరీష్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

లిటిల్ సోల్జర్స్‌ను వరించిన పుడమి రత్న పురస్కారం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు పుడమిరత్న జాతీయ విశిష్ట సేవ పురస్కారం ఎంపిక చేసినట్లు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి తెలిపారు.6 ఏండ్లుగా చిన్నారుల వైద్యానికి సహాయం అందించడం, నిరుద్యోగులకు ఉచిత స్టడీహాల్, అనాథాశ్రమాలకు చేయూత, నిరుపేదలకు జీవనోపాధి కల్పన, రక్తం అందించడం ఇలా మరెన్నో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సేవలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా ఈనెల 29న ఆదివారం ఖమ్మంలో ఈ విశిష్ట సేవా పురస్కారం అందుకోనున్నారు.లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటినరేష్ మాట్లాడుతూ అందరి సహకారం, ఆశీర్వాదం వలనే ఇది సాధ్యమైందన్నారు.సేవను గుర్తించి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.రాబోయే 2025లో కూడా మరెన్నో సేవలు అందిస్తామన్నారు.సేవలోనే తమకు సంతృప్తి ఉంటుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి



గీత కార్మికుడు ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపైనుంచి పడడంతో మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వెలిశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. గ్రామానికి చెందిన గడ్డం చిన్న వెంకన్న(53) గీత కార్మికుడు. రోజువారీగా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడటంతో తీవ్ర గాయాలైనాయి. దీంతో స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లగా.. కండీషన్ సీరియస్‌గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. ప్రభుత్వం నుండి గీత కార్మికుడికి తక్షణం సహాయము ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం తిరుమలగిరి మండల కార్యదర్శి చిత్తలూరి సోమయ్య సొసైటీ అధ్యక్షుడు ధూపాటి రాములు, మాజీ సొసైటీ అధ్యక్షులు గడ్డం పెద్ద వెంకటయ్య, మాజీ సర్పంచి ఆకుల వీరయ్య తదితరులు డిమాండ్ చేశారు.

'యువత రాజకీయాల్లో రాణించాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్



యువత రాజకీయాల్లో రాణించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు గురువారం ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ గతంలో కూడా అధిక అసెంబ్లీ స్థానాలలో యువతకే ప్రాధాన్యం ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా యువతకు పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యతిరేకి వైయస్ రాజశేఖర్ రెడ్డి తల్లి తెలంగాణలోకి పర్యటన సందర్భంగా, తెలంగాణ లోకి అడుగుపెట్టకుండా నాడు మీరు చూపిన తెగువ అభినందనీయమని మధును ఆమె అభినందించారు. త్వరలో రాష్ట్ర పార్టీ కమిటీలో యువతకు అవకాశం కల్పించే విధంగా కెసిఆర్‌తో చర్చిస్తానన్నారు. భవిష్యత్ అధికారం తమదే అన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేసే వరకు ఉద్యమించాలి

- తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీరాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి

నవతెలంగాణ-మోతె



ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ రద్దు అయ్యేంతవరకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి పిలుపునిచ్చారు. గురువారం మోతె మండలం సర్వారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగిన 'ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ-దాని దుష్పలితాలు-ప్రజలపై ప్రభావం' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ధాన్యాలతో ఉత్పత్తి చేసే ఇథనాల్ కంపెనీని ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా దాని దుష్ఫలితాలను ప్రజలకు వివరించకుండా రావిపాడు గ్రామంలో నిర్మించడానికి ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా తెలంగాణలో 30 ఇథనాల్ కంపెనీలకు అనుమతులు ఇవ్వడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేవిధంగా కొమ్ముకాస్తుందని, ప్రజల అభిప్రాయాల ను నివృత్తి చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బాధ్యత ఉందన్నారు. ఆహార ధాన్యాల ద్వారా ఇథనాల్ ఉత్పత్తి చేసే విధానాన్ని మానుకొని ఇతర ప్రత్యమ్నయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఆహార ధాన్యాలను ఉపయోగించడం వలన భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా నీరు కూడా అవసరం ఉంటదని దీనిని పాలేరు జలాలను వాడటం వలన మంచినీరు కొరత, పంటల సాగుకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భూగర్భ జలాలను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా ఈ కంపెనీ వాడుకుంటే ఈ ప్రాంత రైతాంగం, ప్రజలు బోరులపై ఆధారపడి పంటలు పండించే పరిస్థితిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలన్నీ ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు సబ్సిడీలు పైన ఆధారపడి నడుస్తాయని దీనివలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ప్రజలు గుండె నొప్పి, తలనొప్పి,కళ్ళు దురద, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ కారకాలు, శ్వాసకోస వ్యాధులు లాంటి అనేక నష్టాలు ఉన్నాయని తక్షణమే కంపెనీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కంపెనీ ద్వారా 30 కిలోమీటర్లు పైగా వాసన రావడం మూలంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి కాలుష్యం లేకుండా కంపెన నడిపించాలని నిబంధనలు ఉన్నాయని ఆ నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ నిర్మాణం చేస్తున్నారని అన్నారు. తక్షణమే కంపెనీని రద్దు చేయాలని కోరారు. ఎస్ఎంకెఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ఉప్పుల సందీప్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పద్మ, గ్రామ సర్పంచ్ మిక్కిలినేని పురుషోత్తం రావు, ఉప సర్పంచ్ నల్లాల శ్రీను, ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మండారి డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, నారబోయిన వెంకట యాదవ్, ఆవుల నాగరాజు, నకిరేకంటి చిట్టిబాబు, గుండు వెంకన్న, చామకూరి నరసయ్య, కునుకుంట్ల సైదులు, గంట నాగయ్య, గుంజలూరు కోటయ్య, పుల్లూరి సింహాద్రి, మధు, యోగానందం, మేకల గురు కృష్ణ, పల్స మల్సూర్, ఉప్పుల మధు యాదవ్, వీరబోయిన లింగయ్య, మదర్ గౌడ్, యాదవ్, సోమ గాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రూ.12వేలు ఇవ్వాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



గ్రామసభల ద్వారా అర్హులైన వ్యవసాయ కూలీలను గుర్తించి అర్హులందరికీ రూ.12 వేల భరోసాను అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పోసన బోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కూలీల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. 100 రోజుల ఉపాధి పని చేసిన జాబు కార్డు దారులను మాత్రమే ప్రభుత్వం కల్పించే వ్యవసాయ కూలీల భరోసాకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం విచారణ ఇవ్వాలని లబ్ధిదారులను కుదించే ఈ చర్యలకు స్వస్తి చెప్పి గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి తక్షణమే విధి విధానాలు రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో అఖిల పక్షం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరితో పాటు కూలీ పనిచేసుకొని బ్రతికే పేదలందరికని అర్హులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, తేనె లింగమ్మ, కునుకుట్ల రాంబాయి, చలికంటి మంగమ్మ కునుకుట్ల అరుణ, దూబ రమణ, తేనె పద్మ, మైలబోయిన నాగమ్మ, కందుల నాగమణి, తేనే రాధ, తేనె లక్ష్మీ, చెలికంటి బాల సైదులు, బుద్ది, బాల సైదులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల



వాసవి క్లబ్ మండల నూతన కమిటీని ఎన్నిక గురువారం వాసవీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా అర్వపల్లి ప్రవీణ్, కందిబండ సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా బ్రహ్మాదే వర అఖిల్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ విఎస్ గోల్డెన్ కెసిజిఎఫ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసి డెంటు వంగవేటి వెంకట గురు మూర్తి, ఆర్య వైశ్య సంఘం నాయకులు పోతుగంటి శ్రీనివాసరావు. డిస్ట్రిక్ కోఆర్డినేటర్ పివిడి ప్రసాద్ శ్రీనివాసరావ్, చక్క కిషోర్, చిల్లంచర్ల యశ్వంత్, వాసవి క్లబ్ సభ్యులు మరియు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సరెండర్ బిల్స్ మెడికల్ రీయింబర్స్మెంట్, జీపిఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్స్, పెన్షనర్ల రిటైర్మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈనెల 28 నుండి 30 వరకు నల్లగొండలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యా సదస్సుకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం, బి రమేష్, సిహెచ్ రమేష్, డి.లాలు ,కే పాండురంగ చారి, ఎం రవీందర్,ఎస్ సాంబయ్య, డి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు టీచర్స్‌కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు ఉపాధ్యాయుల కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే.నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ప్రయివేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులందరికీ ఆరోగ్యశ్రీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 2న సావిత్రిబాయి పూలే 194వ జయంతిని జయప్రదం చేయాలని కోరారు. పూలే జయంతి సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి గౌరవ సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సన్మాన సభ జనవరి రెండవ తేదీ 2025న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, వీరన్న, రజిత, నాగమణి, శైలజ రెడ్డి, శైలజ, శోభన్ ,అమరావతి తదితరులు పాల్గొన్నారు.

టీబీఈఎస్ఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాతులోతు ధారాసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా డి రఘునాయక్, కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గ అధ్యక్షులుగా వాంకుడోత్ వెంకన్న నాయక్ ను ఎన్నుకున్నారు. సంఘం మాజీ అధ్యక్షులు మంగత్య నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారిగా రాములు నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పాతులోతు ధారాసింగ్ నాయక్ మాట్లాడారు. అనంతరం తమ నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, బంజారా ఉద్యోగులకు నూతన కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బాలోజీ నాయక్, డి లాలూ నాయక్, జి మోతిలాల్, బి పాండు, డి తావూరియా, జి.రమేష్, డి రఘుపతి నాయక్, వినోద్, హౌసింగ్, రామ్ సింగ్, లావుడ్య చందూలాల్ నాయక్, లింగ నాయక్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మద్దిరాల

ప్రజలు భక్తి భావంతో మానసిక ప్రశాంతత పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్ననెమిలలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ కంట మహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల వృత్తులకన్నా గౌడకుల వృత్తి అతి ప్రమాదమైనదని అటువంటి గౌడన్నలపై శ్రీ కంఠమహేశ్వర స్వామి దీవెనలు ఉండి వారి కుటుంబాలు సంతోషంగా ఉండేలా చూడాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా గౌడ కుల అధ్యక్షుడు చంద్రయ్య గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయమని కోరగా వెంటనే స్పందించి నిర్మాణం చేపట్టే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎస్సారెస్పీ జలాలు గ్రామ చెరువులోకి రావట్లేదని రైతులు తెలియజేయక సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు గౌడ సంఘ గ్రామ అధ్యక్షుడు అనంతల చంద్రయ్య కార్యదర్శి మల్లయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలోని వినాయకుడి దేవాలయంలో గురువారం గురు స్వాములు అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతోజు భాస్కరాచారి, గురుస్వాములు కంచర్ల శేఖర్, శివకోటి నవీన్ ఆలయ అర్చకులు కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు 41 రోజులపాటు దీక్ష చేసి గురుస్వాముల ఆధ్వర్యంలో 15 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టించుకుని శబరిమలై జ్యోతి దర్శనానికి బయలుదేరారు. ఇదే క్రమంలో భాగంగా నవతెలంగాణ రిపోర్టర్ నెల్లుట్ల రాజు (కత్తిస్వామి) కూతురు నెల్లుట్ల జశ్విని పుట్టినరోజు సందర్భంగా కుమారి జశ్వినిని అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బెల్లంకొండ నరేష్,గద స్వాములు గిలకత్తుల నాగరాజు, బౌరోజు వేణు, గంట స్వాములు వేల్పుల రమేష్,రాకేష్, కన్నె స్వాములు వల్లపు సందీప్, చౌగోని మురళి, బౌరోజు యశ్వంత్, కందుకూరి శివ, యనగందుల వంశీపాల్గొన్నారు.

'మన ఇసుక- మన వాహనం'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక - మన వాహనం పథకం ద్వారా ఇసుక కొనుగోలు కొరకు మన తిరుమలగిరి మండలంలోని నందాపురం రీచ్ నుండి ఇసుక తోలుకొనుటకు పర్మిషన్ ఇవ్వబడిందని తహశీల్దార్ బి.హరిప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుక కావలసినవారు ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోసుకోవాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను పొందాలని ఈ పథకాన్ని అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-మోతే

విద్యుద్ఘాతానికి గురై ఓ గేదె మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొరి పెళ్లి గోవర్ధన్ రోజు మాదిరిగా పశువుల మేపటానికి వెళ్ళాడు. విద్యుత్తు షాకుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. దీని విలువ రూ.70 వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

జై భారత్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులు దహనం

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ అసమానత దినోత్సవం సందర్భముగా తిరుమలగిరి మండల కేంద్రంలో జై భారత్ ఆధ్వర్యంలో గురువారం మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్స రామ్మూర్తి నేతృత్వంలో అందరి చేత అసమానత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాద్ పట్టణంలో అసమానతలకు వ్యతిరేకముగా అందరూ సమానత్వంతో సమాజంలో మెలగాలి, అందరికీ సమాన హక్కులు కావాలనీ ఆరోజుల్లో వృత్తుల పేరుతో, కులాల పేరుతో సమాజాన్ని విడదీసి అంటరాని వారిగా, తక్కువ వారీగా చేసి అగ్రకులాల వారు మనుస్మృతి పేరుతో చేస్తున్న నియంతృత్వానికి, దాష్టీకానికి వ్యతిరేకముగా చరమగీతం పాడేలా ఆ మనుస్మృతి దహనం చేసిన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు వెంకన్న, మహేష్, వంగరి సోమకృష్ణ, చాంద్ పాషా, రహమాన్, పులిమాటి వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా మండల పూజా కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో, పంచామృతాలతోటి, చందనం, కుంకుమ, విభూది, తేనె వివిధ రకాల పండ్లతోటి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో అయ్యప్ప స్వామి భజనలతోటి, శరణు ఘోష తోటి మారుమ్రోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం దాతలు సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంతాల దమయంతి నాగయ్య దంపతులు, మారెళ్ళ పుల్లారెడ్డి నాగమణి దంపతులు, మడత రవి గురుస్వామి, కోళ్లూరి మహా లక్ష్మయ్య గురుస్వామి, మాదాసు వీరస్వామి నాంచారమ్మ దంపతులు, చిరుమళ్ళ చంద్రశేఖర రావు రాణి దంపతులు, నీల సత్యనారాయణ అరుణ దంపతులు, కందరబోయిన వీరస్వామి అనసూ దంపతులు, సత్యం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పస్యా పద్మ గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గత వందేళ్ల చరిత్రలో బడుగు బలహీన వర్గాల కోసం భారతదేశ వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం చేస్తూ పేదలకు అండగా ఉందన్నారు. దేశ సంపదను ఆదాని అంబానీలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతున్నారన్నారు. వేలకోట్ల రూపాయల రూపాయల బ్యాంకు రుణాలు తీసుకొని చెల్లించని బడా పెట్టుబడిదారులకు ప్రభుత్వం రుణాలను మాఫీ చేస్తుందన్నారు ఇది ఒక రకంగా బ్యాంకులను దివాలా తీయించడమే కాకుండా దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పటమే అన్నారు. బ్యాంకు అప్పులు ఇప్పటివరకు ఎగ్గొట్టిన వారంతా రాజకీయ నాయకులు వారి అనునాయులే అన్నారు. ఈ నెల 30న ఉమ్మడి నల్గొండలో జరిగే సీపీఐ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలి అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు దేవారం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, ధూళిధనుంజయ నాయుడు, సుందరి పద్మ, జక్కుల రమేష్, సత్యవతి, గిని రెడ్డి వెంకట్ రెడ్డి, నరసయ్య, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: దేశంలో ఉన్న పేద ప్రజలకష్టసుఖాలను పంచుకోవడంలో కమ్యూనిస్టులే జీవనాధారంగా నేటి వరకు కొనసాగుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో సీపీఐ 100 ఏండ్ల వేడుకల సందర్భంగా ఆ పార్టీ జెండాను స్వతంత్ర సమరయోధులు పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు ఎగరవేసిన అనంతరం గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం ఆశయాల కోసం నేటికీ పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. అందుకు నిదర్శనం మహబూబ్‌నగర్ జిల్లా లగచర్లలో జరిగిన సంఘటన ఉదాహరణగా చెప్పుకోవచ్చు అన్నారు. లగచర్లలో విషయం కమ్యూనిస్టు నాయకులు తెలుసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియజేయడంతో విషయం సద్దుమణిగిందన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే బడుగు, బలహీన వర్గాల ప్రజలు సర్వం కోల్పోతారు అన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుండి చిలుకూరు సహకార సంఘం డైరెక్టర్ కస్తూరి సైదులు దుగ్గబోయిన అంజయ్య ఉడుం నరసింహారావు మరో 10 మంది కార్యకర్తలు సీపీఐ కండవల కప్పుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో



చిలుకూరు

సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు గౌడ సంఘం నాయకులు కొండ కోటయ్య ఉప సర్పంచ్ ముక్క లక్ష్మీనారాయణ, కార్యదర్శులు ఎస్. కె సాహెబలి, చిలివేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, సిద్దెల రాములు, సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: భారతదేశ స్వాతంత్ర్యం కొరకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టేందుకు స్వాతంత్ర్య పోరాటంలో అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి నిజాం నవాబును ఈ దేశం నుండి పారద్రోలడానికి సీపీఐ చేసిన కృషి ఎనలేనిదని ఆ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాజారాం అన్నారు. గురువారం పార్టీ ఏర్పడి 100 వసంతాల సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు కోట రామస్వామి చే ఆవిష్కరింపజేసి మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు కార్మికులు కర్షకులు పేదల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ముందుండి పోరాటాల ద్వారా తెలంగాణ సాధించేందుకు కృషి చేసిందన్నారు.ఈ నెల 30న నల్లగొండలో జరిగే శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య నాయకులు సతీష్, ఎల్లయ్య, నరసయ్య, నజీర్, రమేష్, వెంకన్న, సురేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి

చింతలపాలెం: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సీపీఐ కార్యాలయం) వద్ద సీపీఐ జెండాను ఎగురవేశారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర కలిగిన సీపీఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. అనంతరం 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ నాయకులు చిత్తలూరి వీరబాబు, షేక్ జియాలుద్దీన్, గోనె అంకయ్య, అబ్దుల్ భాష, భుక్యా రామారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, భీమిశెట్టి సత్యనారాయణ, తాళ్లూరి సత్యం, బాలచంద్రుడు, తోకల సైదులు, గొంగరెడ్డి వెంకటరెడ్డి, గంధం కొండ, గంధం మంగయ్య, షేక్ మహ్మద్ ఖాసిం, రావుల నరసయ్య, చిత్తలూరు పుల్లయ్య భీమిశెట్టి కృష్ణమూర్తి, సాయబల్లి, మైబు, మాహమ్మద్ జాని, నర్సయ్య, చింతిరాల నాగేశ్వరావు, చింతిరాల రామారావు, చిలక యేసు, అంజయ్య, ఎల్లయ్య, శ్రీను ,కోటిరెడ్డి, వీరబాబు, అఫ్జల్, సాయి, బాలు, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్‌లో ట్రైన్ ఆపాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తుల కొరకు బీబీనగర్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ స్పెషల్ ట్రైన్ ఆపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి అయ్యప్ప భక్తులు వినతిపత్రం అందజేశారు. కాగా ఆయన గురువారం యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయ గిరిప్రదక్షిణలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి చేయగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పుట్ట శివకుమార్ యాదవ్, నిఖిల్, కంబాలపల్లి వంశీయాదవ్, నల్లమాస శివగౌడ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ,రాష్ట్ర ప్రభుత్వవైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తుంటే అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండిస్తున్నామన్నారు.ఏం జరిగిందో తెలియదు..ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పరు.. ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయరు.. ప్రజా సమస్యలపై మాట్లాడే వారిని.. పొద్దుపొద్దున్నే వచ్చి అరెస్టు చేయడం ఏంటని నిలదీశారు. ప్రజాస్వామిక ప్రభుత్వం కాదని, అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు.అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామని, అక్రమ అరెస్టులు తగదన్నారు.



ఎమ్మెల్యే, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం బైపాస్‌లోని సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్ పాస్‌ను మంజూరు చేపించినందుకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రానికి చెందిన గొలుసులకొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఐటిపాముల రవీంద్ర కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొలుసుల దుర్గయ్య, ఆలకుంట్ల యాదగిరి, కల్కూరి నరసింహ, గుంజ మహేష్ ,గొలుసుల చిన్నదుర్గ పాల్గొన్నారు.



ఆలేరు ఎమ్మెల్యేను కలిసిన సైనిక గ్రూప్ యాదాద్రి సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చదవడానికి ఆసక్తి ఉన్న సరైన వసతులు లేక, కనీసం బుక్స్ కూడా కొనుక్కోలేని పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇప్పించడం కోసం సైనిక గ్రూప్ ముందుకు వచ్చినట్లు ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జి బండారు ప్రసాద్ గురువారం తెలిపారు. ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యకు సైనిక గ్రూప్ చేసే సేవల గురించి వివరించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సెంట్రల్,స్టేట్‌జాబ్స్ కోసం చదివే విద్యార్థులకు తనవంతుగా 50 సెట్లబుక్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సైనిక గ్రూప్‌సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్, విజయ్, ప్రశాంత్, ఝాన్సీ పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల బండి సత్యనారాయణ అకాల మరణం చెందగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, పిల్లలమర్రి శంకరయ్య, గాజులలావణ్య వెంకటేష్, బండి నాగయ్య, బండి కొమురయ్య, భిక్షపతి, యాదగిరి, మల్లేష్, నాగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా జూపల్లి దీపిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా జూపల్లి దీపికను ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నక్క.జానారెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ నాపై నమ్మకంతో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా నియమించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్నరోజులలో నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడ్తానన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి మోత్కుపల్లి

నవతెలంగాణ-రాజపేట

మండలం పారుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ కవిత తిరుపతిరెడ్డి అన్న కూతురు పెళ్లికి ప్రముఖులు మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు, మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి గురువారం హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గిరి రెడ్డి ముకుంద రెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి,చింతలపూడి వెంకట్రాంరెడ్డి,రాపోలు లక్ష్మారెడ్డి, మోతుపల్లి ప్రవీణ్ హిమ్మత్ సింగ్,సీతాల వీరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు ప్రకటించాలి

- భారీ యంత్రాలతో పనులు సాగిస్తే సహించం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెంటయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కొమ్మాయిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతిపాదిత స్థలం గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబుజా సిమెంటు కాలుష్య పరిశ్రమను రద్దు చేసి ప్రభుత్వం రామన్నపేట ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ముక్తకంఠంగా ప్రజలు వ్యతిరేకధోరణితో అభిప్రాయం చెప్పిన అధికారులు ఇప్పటివరకు పరిశ్రమ రద్దుపై ఎలాంటి ప్రకటన చేయకుండా



ప్రజలను గందరగోళ పరుస్తున్నారనివిమర్శించారు. రెండు రోజుల నుండి పెద్దభారీ యంత్రాలతో, వాహనాలతో పనులు జరుగుతున్నాయని, పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా పనులు ప్రారంభిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు హాని చేసే కాలుష్య పరిశ్రమను రద్దుచేసి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మళ్లీ అన్ని గ్రామాల నుండి ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి ఎర్ర కాటమయ్య, నాయకులు అంతటి సత్తయ్య, సాగర్ల శేఖర్, అంతటి నర్సింహా, గుణగంటి మల్లేశం, కల్లూరి జంగయ్య, శానకొండ రామచంద్రం, దావనూరి ప్రశాంత్, రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కడదాకా కమ్యూనిస్టుగా బతికిన పొట్లచెర్వు రాములు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజల పక్షాన పోరాటమై నిలిచిన సీపీఐ(ఎం) నాయకులు పొట్లచెరువు రాములు నిబద్ధతతో కడదాకా కమ్యూనిస్టుగా జీవనం సాగించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు.మండలంలోని కొమ్మయిగూడెం గ్రామంలో పార్టీ మాజీ మండల కమిటీ సభ్యులు పొట్లచెరువు రాములు నాలుగో వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్మారకస్థూపానికి పూలమాలలేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాములు సీపీఐ(ఎం) కార్యకర్తగా అనుబంధ ప్రజా సంఘాలైన ప్రజానాట్యమండలి, వృత్తి సంఘాల ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కడవరకు నిబద్ధతగా పనిచేశారన్నారు.ప్రభుత్వం అవలంబించే ప్రజావ్యతిరేక విధానాపై ఉద్యమాలు నడిపించారన్నారు.. రాములు మృతి పార్టీ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరనిలోటని ఆయన ఆశయాల కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి శానకొండ వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి ఎర్ర కాటమయ్య, కుటుంబ సభ్యులు పొట్లచెరువు రాధ, గాయత్రి, అంతటి నర్సింహ, సాగర్ల శేఖర్, గుణగంటి మల్లేశం, శానకొండ రామచంద్రం, దావనూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట, గురువారం, మహాలక్ష్మి ట్రేడర్స్ భువనగిరి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, రామాజీపేట గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కుండే సిద్ధులు, మాజీ ఉపసర్పంచ్ మొగిలిపాక శంకర్, ఆరే జహంగీర్‌గౌడ్, నమిల నరేష్, కోల అరుణ, యాదగిరిగౌడ్, తలుపునూరి వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోమని, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్‌కుమార్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మూటకొండూర్ మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభ లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫోటో లేకుండా సభలో ఫ్లెక్సీపెట్టి, కుటుంబం లాంటి కాంగ్రెస్‌లో కొందరు స్వార్థ రాజకీయలకోసం పార్టీ పేరును బదనాం చేస్తున్నారని చెప్పారు. పార్టీ లో ఉంటూ పార్టీ కి నష్టం చేసే వారిని సహించేది లేదని హెచ్చరించారు.ఆదివారం జరిగిన సన్మాన సభలో నాయకులపై షోకాస్ నోటీసు జారీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమ మహేష్ గౌడ్ , అఖిల్, అజయ్ కుమార్, రమేష్, మధు, మహేష్ ,సతీష్ ,బాలరాజు చరణ్, రాహుల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పౌతి అమలు నిలిపివేయాలంటూ వినతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట రెవెన్యూ పరిధిలోని 243, 244 సర్వే నెంబర్‌లోని 7 ఎకరాల 10 గుంటల భూమి పౌతి అమలు నిలిపివేయాలని కోరుతూ మంచాల రజిత కలెక్టర్ హనుమంతరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.గురువారం ఆమె వివరాలు చెప్పారు. తన మామ మంచాల దుర్వాసులు గత నెల 11వ తేదీన మరణించగా అయన పేరున ఉన్న 7 ఏకరాల 10 గుంటల వ్యవసాయ భూమి అత్త పౌతి విరాసత్ అమలు నిలిపివేయాలని కోరారు.దుర్వాసులుకు ఇద్దరు కుమారులు రాము, గోపికృష్ణ ఉన్నారని,తన భర్త రాము చనిపోగా తనకు తెలియకుండా పౌతి విరాసత్ రిజిస్ట్రేషన్ అమలు చేసుకుంటున్నారని వాపోయింది. దీంతో తనకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపింది. రాజపేట తహసీల్దార్‌కు పౌతి విరాసత్ మార్పిడి అమలు చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈనెల 24వ తేదీన కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు.

బుగ్గమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన అంతటి బుగ్గమ్మ చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి గ్రామం మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్‌గౌడ్ నివాళులర్పించారు. అంతటి మల్లేష్‌కు, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మెన్ జెల్లా మార్కండేయ, మాజీఎంపీటీసీ మేడి రామలింగం, తెలంగాణ ఉద్యమకారులు కునూరు శ్రీనివాస్‌గౌడ్, కూనూరు ధనుంజయగౌడ్, చెరుకు సత్తయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేడి కృష్ణ, మేడి యాదయ్య , మేడి నర్సింహా పాల్గొన్నారు.





బునాది కాలువ ద్వారా రైతులకు నీరందించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని టేకులసోమారంకు చెందిన గ్రామస్తులు గురువారం శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లను స్థానిక కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేశం ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. గ్రామానికి వచ్చే బునాదిగాని కాలువను అభివృద్ధిపరిచి పూర్తి స్థాయిలో రైతులకు నీరు అందించాలని, గ్రామాభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని కోరారు.వారు స్పందించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేగూరి జంగయ్య,వెలిమినేటి సురేష్, గణేష్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో గురువారం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహనబాబు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సోషలిస్టు రాజ్య నిర్మాణం కోసం పోరాటాలే శరణ్యం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

సోషలిస్టు రాజ్య నిర్మాణం కోసం పోరాటాలే శరణ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు.గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఆ జిల్లా పార్టీ కార్యాలయం ముందు జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, అంబేద్కర్ విగ్రహం ముందు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఎర్రజెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన సభకు సీపీఐ పట్టణకార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ మండలకార్యదర్శి సామల శోభన్‌బాబు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు చింతలపెంటయ్య, బద్దం వెంకట్‌రెడ్డి, కూరాకుల అబ్బులు, ఎస్‌కె.అమీర్, రేష్మ, కోలా మంజుల, ఆస్మాబేగం, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రాజపేట : రాజపేట మండలకేంద్రంలో రైతులు కార్మికులు బడుగు బలహీన వర్గాలు కలిసి సీపీఐ ఎర్రజెండాను ఎగురవేశారు.1925 నుండి ఇప్పటివరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలను వివరిస్తూ రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య రాజపేట మండల పార్టీ కార్యదర్శి సిగుళ్ల లింగం మాట్లాడారు.30వ తేది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగే బహిరంగ సభకు రాజపేట మండలం నుండి గ్రామ గ్రామాల నుండి అధికసంఖ్యలో కార్మికులు, రైతులు, హమాలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సిద్ధులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతికుమార్ అధ్యక్షతన జరగగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చెడే చంద్రయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, వివిధ గ్రామ శాఖ కార్యదర్శి బొనుగా సుదర్శన్‌రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చెడే నాగేష్,



భువనగిరిలో..

బెల్లి శ్రీకాంత్, ఎడ్ల వెంకటయ్య చుక్క అంజయ్య, మొగులయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: మండలకేంద్రంలో సీపీఐ కార్యాలయం ఎదుట పట్టణ కార్యదర్శి పంజాల వెంకటేష్ ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను శాలువా కప్పి సన్మానించి ఘనంగా పార్టీ శతజయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారపాక వెంకటేశం,మాజీ సర్పంచ్ యాస బుచ్చిరెడ్డి నాయకులు బొబ్బల లాల్‌రెడ్డి, కసరబోయిన సత్తయ్య, సుల్తాన్‌పురుషోత్తం, పంజాలఐలయ్య,మజ్జిగ నరసయ్య, వనం నారాయణ, చామల సోమయ్య, మల్లం శ్రీను, యాస నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : సమరశీల పోరాటాలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు.సీపీఐ 100 సంవత్సరాల వార్షికోత్సవం పురస్కరించుకొని యాదగిరి గుట్ట పట్టణం గాంధీనగర్ నుండి 100 సంవత్సరాలకు సూచికగా 100 పథకాలను చేతబోని కమ్యూనిస్టు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ బండి జంగమ్మ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి శ్రీధర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ ,సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ ,మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు ,గోపగాని రాజు ,బండపల్లి నరసయ్య ,రాయగిరి బాలకిషన్ ,ఆరె పుష్ప ,మునుకుంట్ల నరసమ్మమాటూరు మల్లయ్య మద్దూరు భాగ్యమ్మ ముక్కర్ల పెంటయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి ఉత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ, మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, భగవంత, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, ఎర్ర బిక్షపతి, ఆకిటి శంకర్, శ్రీరామోజు నర్సింహ్మా చారి, కాడయ్య, పర్సా సుదర్శన్, కళ్లెం యాదగిరి, ఏనూతుల రమేష్, సిఎచ్ మల్లేష్, పల్లె మల్లేష్, నర్సింహ్మా, ఈసం గాలయ్య, కర్రె మల్లయ్య, యండి దస్తగిరి, గాదే ఊసయ్య, మందడి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు: మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నుండి పోలీస్ స్టేషన్ వరకు అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహంవరకు ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల్లో సైతం జెండాను ఆవిష్కరించారు.అనంతరం సీపీఐ సీనియర్ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ,మండల కార్య దర్శి గాదెగాని మాణిక్యం, బొమ్మలరామారం మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశ్,సహాయ కార్యదర్శులు ముస్కు పెంటారెడ్డి,ఆలేటి బాలరాజు కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్ మంచాల రాధమ్మ, పసులు నర్సింహ, పల్లె వెంకన్న, ఏనుగు వెంకట్‌రెడ్డి, కొల్లూరి మల్లేశం,సొప్పరి భాగ్యమ్మ, బొలగాని అశోక్ ,జివిలికపల్లి గణేష్,బీరకాయల మధు, జివిలికలపల్లి పాండు, రేగు పాండు, బొంగు భిక్షం, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో...

ప్రయాణికురాలికి పోగొట్టుకున్న బ్యాగు, డబ్బులు అప్పగింత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీ జి ఆర్-3 సర్వీస్ టిఎస్ఆర్టిసి బస్సులో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన ఎన్.ఉపేంద్ర మొబైల్ నెం.8367358540 మహిళా ప్రయాణికురాలు ఘటకేసర్ నుండి, జూబ్లీ బస్సుస్టేషన్‌కు వెళ్లి బస్సులో తన బ్యాగ్‌ను మర్చిపోయి ంది. గమనించిన యాదగిరిగుట్ట డిపో కండక్టర్ సీహెచ్.రమేష్, ఇ .175193 బ్యాగ్‌ను భద్రపరిచి డిపోలో అందజేశారు. ఆ బ్యాగులో రూ.1.50లక్షల నగదు, 2 జతల వెండి పట్టా గొలుసులు, అధార్ కార్డ్, పాన్‌కార్డు, రేషన్‌కార్డ్ లు ఉన్నాయి. దీంతో ఆ మహిళా డిపో ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు.



రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మర్యాల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలో మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి గురువారం తెలిపారు.జిల్లాకేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మైదానంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అక్షిత, శ్రావణి, రేణుక, ఫుట్బాల్ పోటీల్లో దీపిక, సోనియా, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు,మహబూనగర్‌లో ఈనెల 27 నుండి 30వ తేది వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలు జరుగు తున్నాయి.విద్యార్థులను హెచ్ఎం నిర్మల జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



నూతన ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతుల ప్రదక్షిణలు

- రేపు మాపు అంటూ రైతులను నెలలుగా తిప్పించుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నూతన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు చెల్లించిన రైతులు నెలల తరబడి సంబంధిత ఏఈ డిఈ ఏడిఈ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. ఫలితం లేకుండా పోయింది. రేపు మాపు అంటూ సంబంధిత అధికారులు కాలం వెళ్లబుచ్చుకుంటూ వెళుతున్నారు. కొన్ని సమయాలు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మంజూరు గాక ఆఫీసుకు వచ్చిన రైతులకు సరైన సమాధానం చెప్పలేక అధికారులు ముఖం చాటేస్తున్నారు. సాధారణంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ల మరియు స్తంభాలు మెటీరియల్ కోసం విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం రైతులు డీడీలు చెల్లించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేలాది మంది రైతులు డీడీలు చెల్లించారు. నెలల తరబడి కాలం గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ట్రాన్స్ఫార్మర్లు మంజూరై ఆయా సబ్ స్టేషన్ లకు రావటం లేదు. ఈ విషయం స్థానికంగా ఉన్న అధికారులు జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది ఒకటి రెండు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనా అవి ఏమాత్రం సరిపోవటం లేదు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం సీజన్ మొదట్లో డీడీలు చెల్లించినా.. రైతులకు రబి సీజన్ మొదలైనప్పటికీ కూడా నూతన ట్రాన్స్‌ఫార్మర్లు రాకపోవడంతో రవి సీజన్లో పంట నష్టపోవలసి వస్తుందని స్థానికంగా ఉన్న విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాకాలం పంట నష్టపోయామని తిరిగి రబీ సీజన్లోరెండో పంట కూడా వేసుకుందామంటే నూతన ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో సంవత్సరం పూర్తిగా పంట నష్టపోతున్నామని తెలియ జేస్తున్నారు. కొన్ని సందర్భాలలో సిబ్బందితో ఘర్షణకు దిగుతున్నారు. సిబ్బంది వారికి సర్ది చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. సాధారణంగా డీడీలు చెల్లించిన తర్వాత సీరియల్ ప్రకారం వ్యవసాయ కనెక్షన్ల మంజూరు కోసం జాప్యం లేకుండా ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయాలని గతంలో ప్రభుత్వం చెప్పింది. నాయకులు కూడా పలు సందర్భాల్లో విద్యుత్ అధికారులకు సూచనలు చేశారు. అయినప్పటికీ అది ఆచరణకు నోచుకోకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతాంగ సమస్యలపై మరియు పంటలపై అవగాహన ఉన్న వ్యక్తి విద్యుత్ మరియు ఆర్థిక శాఖ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అయినప్పటికీ జాప్యం జరుగుతుండటం దురదృష్టకారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా రాష్ట్ర స్థాయి విద్యుత్ శాఖ అధికారులు జాప్యం లేకుండా వెనువెంటనే డీడీలు చెల్లించిన రైతులకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు మరియు సంబంధిత మెటీరియల్ మంజూరు చేసి రెండో పంటకు నష్టం వాటిల్లకుండా చూడాలి. లేనట్లయితే విద్యుత్ కార్యాలయం ముందు నియోజకవర్గ మండల కేంద్రాలలోనూ ధర్నాలు చేయటానికి రైతులు సిద్ధమవుతున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వానికి విద్యుత్ శాఖకు చెడ్డ పేరు వస్తుంది వెంటనే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది.



హోమియో వైద్యశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో హోమియో వైద్యశాలను ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రం పరిధిలోని పలువురు నాయకులు హెూమియో వైద్య సేవలు పొందుతున్న ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు సంతకాల సేకరణ జరిపి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వటానికి సిద్ధమవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గ కేంద్రంలో హెూమియో వైద్యశాల లేకపోవడంతో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల ప్రజలు హోమియో వైద్య సేవల కోసం కోదాడ వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికే అన్ని నియోజకవర్గ కేంద్రాలలో హెూమియో వైద్యశాల ఉన్నప్పటికీ హుజూర్నగర్‌ల లేకపోవడం వలన హెూమియో వైద్య సేవలు పొందాలనుకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. కోదాడ హెూమియో వైద్యశాలకువెళ్లినప్పటికీనప్పటికీ కొన్ని సందర్భాలలో మందుల కొరత ఏర్పడుతుందని తిరిగిమళ్లీ మళ్లీ వైద్యశాలకు పోవడం కోసం ప్రజలు వ్య య ప్రయాసలకు గురి కావలసి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి వెంటనే హెూమియో వైద్యశాల ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

30న సీపీఐ భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 30న ఉమ్మడి నల్లగొండలో నిర్వహించనున్న సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చిలం చర్ల ప్రభాకర్ కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో సీపీఐ 100 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాఘవరెడ్డి, దేశగాని శ్రీను, శేఖర్, గుండగాని శ్రీను, శివ, మాల్సూర్, వినయ్ పాల్గొన్నారు.





గడ్డం యాదగిరి మరణం తీరని లోటు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.కాగా గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రూ.9300 ఆర్థికసాయం అందజేశారు.పార్టీ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు ఎలక రాజు యాదగిరి, పార్టీ సహాయ కార్యదర్శి ఘర్ష నరసింహ సీనియర్ నాయకులు గడగొట్టి జంగయ్య చీమ కంఢ్ల రామచంద్రం చెక్క శ్రీను చీమ కంఢ్ల ముత్యాలు పగిళ్ల శ్రీనివాసరెడ్డి చెరుకు అశోక్ కుటుంబ సభ్యులు గడ్డం రాము లక్ష్మణ్ జ్యోతి పాల్గొన్నారు.

ఆశాల రాష్ట్ర బస్‌జాతా సభను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆశాల కు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని,ఆశాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆశాల బస్‌జాతా డిసెంబర్ 29 న భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జరిగే ఆశాల బస్ జాతా సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మకార్మికులకు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ,స్థానిక యూనియన్ నాయకులతో కలిసి స్థానిక పీహెచ్‌సీ వద్ద ప్రచార పోస్టర్‌ను అంటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలివ్వాలని కోరారు.టీబీ, పోలియో సర్వేలకు ప్రభుత్వం పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ఆశాల సభలో జిల్లావ్యాప్తంగా ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ ,నాయకురాలు జి బాలమణి, టి బాలమణి , డి మంజుల తదితరులు పాల్గొన్నారు.



దామన్నను కలిసిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని దామన్న నివాసంలో ఆయన్ని కలిసి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యల నుండి ఆయన పూర్తిగా అధిగమించి, వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకున్నారు. తాను త్వరలోనే సూర్యాపేటకు వచ్చి ప్రజలను, కార్యకర్తలను కలుస్తానని వీడియో కాల్‌తో పాటు ఇంకా తనను నివాసంలో కలుస్తున్న వారితో స్పష్టం చేస్తున్నారు. తాజాగా దామన్న ఎనర్జిటిక్ ఉండడంతో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల బృందం దామన్నతో పాటు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పేద ప్రజలకు అండ ఎర్రజెండా

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ మండలం అమరారం గ్రామశాఖ ఆధ్వర్యంలో అరుణ పథకం ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ ఎర్రజెండా పేద ప్రజలు అండ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి నేటికి వంద సంవత్సరాల పూర్తిచేసుకుందని వారన్నారు. 100 సంవత్సరాల క్రితం ఏ ఆశయాల కోసం అయితే ఆవిర్భవించిందో నేటికి అదే ఆశయం కోసం పోరాడుతుంది అనే ఎర్రజెండా గొప్పదనం అని అన్నారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని యువ నాయకుడు కర్నాటి శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, అమరవరశాఖ కార్యదర్శి పడిగపాటి సైదిరెడ్డి, సహాయ కార్యదర్శి గంజి ఉపేందర్ పాల్గొన్నారు.



17వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్


సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుతుంది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, కవిత లు మాట్లాడుతూ క్యూన్యూస్ ఛానల్‌లో న్యూస్ రీడర్గా ఉన్న మల్లన్న పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘమే సమ్మె చేయిస్తుందని ఓ గుర్తుతెలియని వ్యక్తి చరవాణిలో పంపిన సమాచారాన్ని చదవడం విచారకరమన్నారు. శాంతియుతంగా అన్ని సంఘాల మద్దతుతో మా సమ్మె కొనసాగుతుండగా మాపై బురద చల్లేందుకే పార్టీ అధినాయకత్వాలు మల్లన్నచే ఇలాంటి వ్యాఖ్యలు చేయించారని ఆరోపించారు.మాకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు బయట నుంచి మద్దతు తెలుపుతున్నాయి తప్ప ఏ సంఘానికి లోబడి మేము సమ్మె చేయడం లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్, కృష్ణ,యాకయ్య,చైతన్య,కవిత, మోహనాచారి పాల్గొన్నారు.

నేర్మట నుండి శేరిగూడెం లింకురోడ్డును బాగు చేయాలి



నవతెలంగాణ-చండూరు

నేర్మట నుండి శేరిగూడెం రోడ్డు బాగు చేయాలని, తక్షణమే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలనిసీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గురువారం సీపీఐ(ఎం) నాయకులు గ్రామస్తులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్మట నుండిశేరిగూడెం రోడ్డు బాగు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.200 రైతు కుటుంబాలకు ఈ రోడ్డు అవసరమని,ఈ రోడ్డు అధ్వానంగా తయారుకావడంతో ఈ దారివెంట నడవాలంటే బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల, లెంకలపల్లి, శేరిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు లింకురోడ్లు లేకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వేరే ప్రాంతాల నుండి వచ్చిన పాదాచారులకు కూడా ఈ లింకు రోడ్లు బాగు చేయకపోవడంతో ఈ దారి వెంట నడవాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెంస్వామి, బొమ్మరగొని యాదయ్య, గుయ్యనిపండు, గ్రామస్తులు ఈరటి శ్రీశైలం, రాములు, లక్ష్మయ్య, ఈరటి యాదయ్య, సైదులు,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



పక్కదారి పడుతున్న పోషకాహార పదార్థాలు ?

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని 42 అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న పోషకాహార పదార్థాలు పక్కదారి పడుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రం బాలామృతం పక్కదారి పట్టిన విషయం ఎస్ఓటి పోలీసుల ద్వారా జిల్లా కలెక్టర్ నిర్ధారణ చేసుకొని టీచర్‌ను సస్పెండ్ చేయగా మిగతా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వాణ ఇలాగే ఉండొచ్చునని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిడిపిఓ స్వరాజ్యం తనిఖీ చేయగా నిర్వహణ లోపాలు ఉన్నాయని గుర్తించి నివేదికను కలెక్టర్ కు అందజేశారు. ఇదే తరహాలలో బొందుగుల, రాజపేట 2 సెక్టార్లలోని 42 అంగన్వాడీ కేంద్రాల్లో త్వరలోనే తనిఖీలు చేసి తప్పులున్నచోట్ల చర్యలు తీసుకోనున్నట్లు సీడీపీఓ చెప్పారు. రాజపేట మండలానికి ఇద్దరు సూపర్వైజర్లు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపం వల్ల వారి సహకారంతో పొరపాట్లు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.చిన్నపిల్లలకు, విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు అందజేసే పోషకాహారం తప్పుడు లెక్కలతో దుర్వినియోగం అవుతున్నట్లు పుట్టగూడెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన విషయంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాల పక్కదారి విషయంపై సూపర్వైజర్లపై కూడా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.చిన్నారులు విద్యార్థులు,గర్భిణులు,బాలింతల సంఖ్య పంపిణీ రిజిస్టర్ల నమోదు విషయాలు నిర్లక్ష్యంగా కొనసాగుతున్నట్లు తెలిసింది.



కాఫీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా నరాల శంకర్

నవతెలంగాణ-భువనగిరి

శ్రీరాం తాపీ వర్కర్స్ యూనియన్ భువనగిరి టౌన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నరాల శంకర్ ని మరియు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సల్లా యాదగిరి ని వినాయక తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్, ఒడిషర్ల కృష్ణయాదవ్, వినాయక తాపీ వర్కర్స్ యూనియన్ భువనగిరి టౌన్ అధ్యక్షులు,బీమారి నర్సింగ్‌రావు,కోశాధికారి పిన్నంశ్రీశైలం, కార్యదర్శి,సీమల శ్రీను,సలహాదారులు,అల్లం సత్యనారాయణ,దాసరి కృష్ణ, జిన్న మల్లేష్, ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షుడు తాడూరి మల్లేష్, చిన్న గారి బలరాం, వళ్లాల నాగరాజు, బాణోత్ బిచ్చు నాయక్, వెంకటేష్‌గౌడ్, కరుణాకర్ పాల్గొన్నారు.



పంతంగిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పంతంగి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) చేసే రీలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి గురువారం కోరారు.ఆ పార్టీ పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29,30వ తేదీలలో గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికై రీలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ1 కార్యదర్శి నేరడీ మహేష్ గ్రామ కమిటీ సభ్యులు బోయ మధు, మీసాల లింగయ్య, సిద్ధగోని శ్రీకాంత్, సభ్యులు, ఆనగంటి బొందయ్య, చేకూరి రమేష్,బర్రె రాజు పెరియర్,గుడ్డేటి సుజిత్, బోయ సాయికిరణ్, బోయ నాగేష్, మరియు గ్రామ ప్రజలు బర్రె ఇస్తారి, కడగాంచి పెద్దమల్లేష్, బర్రె యాదగిరి, ఏలూరి లింగస్వామి, బర్రె మహేష్, బండి వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

స్వామి యే శరణం అయ్యప్పా , శరణం శరణం అయ్యప్పా స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలేరు పట్టణంలో సంతోష్ మాత దేవాలయం వద్ద మార్మోగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ మాజీ వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అయ్యప్ప మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఆలేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి , మహా పడిపూజ మహోత్సవం 18 మెట్లు ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తుల సమక్షంలో మాల ధరించిన స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప గీతాలపన చేశారు. జ్యోతిప్రజ్వలన చేశారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పకు వేదిక ఏర్పాటు చేసి, గణపతి, కుమారస్వామి, సుబ్రహ్మణ్య స్వాములను ప్రతిష్టించారు.దీపాలతో ప్రాంతమంతా ముస్తాబు చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీపీ కారోబార్ మృతి

- పది నెలలుగా అందని జీతాలు
- వైద్యానికి డబ్బులు లేక అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-పెద్దవంగర:

ఉప్పెరగూడెం గ్రామ పంచాయతీ కారోబార్ బైన రవికుమార్ (36) అనారో గ్యంతో గురువారం మృతి చెందాడు. గత కొన్నేళ్లుగా జీపీ కారోబార్‌గా విధులు నిర్వహి స్తున్న ఆయన మూర్ఛ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. పది నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు నిలిచి పోయాయి. దీంతో గతంలో చేసిన అప్పులు పెరిగి, తిరిగి వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడికి భార్య ప్రవళిక, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రవి కుమార్ కుటుంబానికి గ్రామ ప్రత్యేకాధికారి, తహశీల్దార్ వీరగంటి మహేందర్‌ల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత రూ.10 వేలు అందజేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు కొసిరబోయిన కుమారస్వామి, కారోబార్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోబార్ మృతి బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మృతి ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. సకాలంలో జీతాలు అందక గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీ కార్మికులకు ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లించాలన్నారు. కారోబార్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

అలుగుబెల్లి భాగ్యమ్మకు నివాళులు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ మృతి చెందారు.ఆమె పార్థివదేహానికి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, వీటీటీటీ సంపాదకులు మాణిక్‌రెడ్డి, నల్లగొండ జిల్లాకమిటీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు.

పశువుల కొట్టం దగ్ధం

- రూ.50 వేల విలువైన ఆస్తి నష్టం



నవతెలంగాణ-తుంగతుర్తి

గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేసిన ఘటన మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంగయ్య గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో పశువుల కొట్టం ఉంది. ఇటీవల అక్కడనే ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు. దీంతో ఇంటికి అవసరమైన దర్వాజాలు, కిటికీలు తలుపులు పశువుల కొట్టంలో భద్రపరిచాడు. గుర్తుతెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేయగా అందులో ఉన్న ఇంటి నిర్మాణం కోసం భద్రపరిచిన తలుపులు దర్వాజాలు, కిటికీలతో పాటు ఎడ్ల బండి పూర్తిగా దగ్ధమైంది. ఈ మేరకు తనకు 50 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

- ఇకపై ఐదేండ్లకోసారి మార్పు
- ఆశావహుల్లో రిజర్వేషన్ల గుబులు
- ప్రతి మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు
- చట్టసవరణతో మారనున్న రాజకీయం



పంచాయతీ ఎన్నికల్లో.. మారనున్న రిజర్వేషన్లు!

నవతెలంగాణ-సూర్యాపేట

గత ప్రభుత్వం 2018లో పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు పదేండ్ల పాటు రిజర్వేషన్లు కొనసాగేలా చేసిన చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సవరించడంతో రిజర్వేషన్లు తారుమారు కాబోతున్నాయి. రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం పలు సంస్కరణలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించగా ఆ చట్ట సవరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత చట్టం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ చట్టంలో పలు కీలకాంశాలను ప్రతిపాదించడంతో పంచాయతీ ఎన్నికల నాటికి రాజకీయంగా పలు ప్రాధాన్యతలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా రిజర్వేషన్ల అంశంపై గ్రామస్థాయి నుంచి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొత్త చట్ట సవరణ వల్ల పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లలో మార్పు కాబోతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు మారనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో రంగం సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు ఇప్పుడు డైలమాలో పడిపోయారు. పదేండ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మంత్రివర్గ ఆమోదం తెలిపింది. ఆ రిజర్వేషన్ల ప్రకారమే ఈసారి కూడా రిజర్వేషన్లు అమలవుతాయని, మళ్లీ గెలిచి అధికారంలోకి రావచ్చని భావించిన ఆశావాహులకు రిజర్వేషన్ల గుబులుతో దిగాలు చెందుతున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మెన్ పదవుల్లో రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాము పోటీ చేయదలచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందోనని ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటి వరకు తమకే ఉంటాయి అనుకున్న రిజర్వేషన్లు అన్నీ మారుతుండడంతో కిందిస్థాయి రాజకీయాలలోనూ పలు మార్పులు చేర్పులు ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు ఆయా గ్రామ వార్డు మెంబర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉందని తెలుస్తోంది.



ప్రతిసారి రిజర్వేషన్లు మార్పు..

పంచాయతీరాజ్ చట్టాన్ని తాజాగా సవరించడం ద్వారా రిజర్వేషన్ల అంశంతో పాటు పలు ఇతర నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఇక పంచాయతీరాజ్‌లో ఒకే విడత రిజర్వేషన్ విధానం అమల్లోకి వస్తుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగమైన గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు ఇక నుంచి ప్రతిసారి ఎన్నికల సమయంలో మారనున్నాయి. గత ప్రభుత్వంలో చేసిన చట్ట సవరణ వల్ల రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమల్లో ఉండగా, దీనిని తొలగిస్తూ పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేశారు. దీంతో ఐదేళ్లకోసారి పంచాయతీ ఎన్నికలు జరిగితే అప్పుడు మరోసారి రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుంది.

ప్రతి మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు..

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండే విధంగా ప్రభుత్వం ఈ చట్టంలో సవరణ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టంలో జనాభా ప్రాతిపదికన ఉండడంతో కొన్ని చోట్ల ఇద్దరు, ముగ్గురు, మరికొన్ని చోట్ల ఐదుగురు, మరికొన్ని చోట్ల పది మంది ఎంపీటీసీలు ఉన్నారు. దీంతో ముగ్గురు ఎంపీటీసీలు ఉన్నచోట్ల పరిపాలనాపరమైన కొన్ని ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఈ నిబంధనను సవరించాలని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు ప్రభుత్వంపై చాలా రోజులుగా ఒత్తిడి తెచ్చాయి. దీంతో చట్టసవరణకు ప్రతిపాదించిన అంశాల్లో ఇక నుంచి ప్రతి మండల పరిషత్ పరిధిలో కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా నిబంధనను పొందుపర్చారు.

కలెక్టర్‌కి ఉప సర్పంచ్‌లనూ తొలగించే అధికారం..

గత ప్రభుత్వంలో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయకపోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఆ సర్పంచ్‌ను సస్పెండ్ చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉండేది. అయితే ఆ తర్వాత ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు అతడు కూడా అవినీతికి పాల్పడితే తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉండేది కాదు. దీనిపైనా సర్పంచ్‌ల చాంబర్, ప్రజాప్రతినిధుల సంఘాల నుంచి ఫిర్యాదులు విజ్ఞప్తులు రావడంతో పంచాయతీరాజ్ చట్టసవరణలో ఈ అంశాన్ని చేర్చింది. తాజా సవరణల్లో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించే ఉపసర్పంచ్‌ను కూడా సస్పెండ్ చేసే అధికారం కూడా కలెక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది.

వార్డు సభ్యులకు మినహాయింపు..

గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు సైతం తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన సవరణల్లో భాగంగా వార్డు సభ్యులకు మినహాయింపు లభించింది. దీంతో ఇక మీదట జరిగే ఎన్నికల్లో వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చులను సమర్పించాల్సిన అవసరం లేదు.

జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు..

జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉండగా ఇటీవల 11 పంచాయతీలను అదనంగా ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 486కు చేరింది. 23 మండలాల్లోని 486 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న 4,322 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటి జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. ఈసారి అదనంగా కొన్ని గ్రామాలు, వార్డులు పెరగడంతో అక్కడ కూడా ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇందుకు గాను జిల్లాలోని గ్రామ పంచాయతీలో 650 కంటే ఎక్కువ ఓటర్లుంటే రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల ఎన్నికల కోసం జిల్లాలో సుమారు 9,500 మంది సిబ్బంది అవసరం కానున్నారు. ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. మొదటి దశలో పనిచేసిన సిబ్బంది. మూడో దశలో కూడా విధుల్లో ఉండనున్నారు. నూతన చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం లభించగానే రిజర్వేషన్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల కోసం వేసిన కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందగానే జనవరిలో నోటిఫికేషన్ ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రచారం సాగుతోంది.

పేద ప్రజలకు అండ సీపీఐ జెండా

- జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేద ప్రజలకు అండ సీపీఐ జెండా అని జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ అవిర్భవించి 100 ఏండ్లు అయిన సందర్భంగా గురువారం స్థానికంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై మూడు నల్ల చట్టాలను తీసుకుని వచ్చి రైతులను ఇబ్బంది పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. తాత్కాలికంగా ఉపసంహరించుకున్నటువంటి రైతు చట్టాలను పూర్తిస్థాయిలో ఉపసంహరి పసవరించుకోవాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 30న నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో వేలాది మందితోని భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండి సయ్యద్ మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న మండల సమితి నాయకులు ఎస్కే సేమియం ఎర్రబోతు పద్మ లింగంపల్లి ఎంకన్న ఎండి రహీం, శైలజ, కళావతి, , జానీ, అక్బర్, ఆదిల్, మజీద్, యూసుఫ్, ధోని తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ ఎర్రజెండా

- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



నవతెలంగాణ-చౌటుప్పల్

పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జెండావిష్కరించారు. అనంతరం మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ కార్యదర్శులు పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేశ్, ఎస్.ఎ.రహమాన్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, నీల భిక్షపతి, రొండి నర్సింహా, దాసరి అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ-నాంపల్లి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ మాతృమూర్తి కర్నాటి పార్వతమ్మ బుధవారం హైదరాబాదులో మృతి చెందారు. గురువారం ఆమె పార్థివ దేహాన్ని మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలోని స్వగృహానికి చేర్చారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, నల్గొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రాగి ఫణి అంజయ్య చారి ఆమె నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. వారితోపాటు సిపిఐ నాంపల్లి మండల కార్యదర్శి ఎస్ రమేష్, సహాయ కార్యదర్శి ఊరిపాక వెంకటయ్య, నేతాళ్లరాజు, ఏఐఎస్ఎఫ్ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు దండిగ వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, బుషిపాక ప్రశాంత్,కానుగుల మహేష్,రవి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా . మండల కేంద్రంలో. సిపిఐ జెండాను మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ సభ నల్లగొండలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో జరగనున్నదని చెప్పారు. ఈ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి వేంపటి శ్రీనివాస్,సంగిశెట్టి శ్రీనివాస్ తోడుసు సైదులు,సీలోజి వెంకటయ్య,బొడ మల్లేష్, మట్టిపల్లి మల్లయ్య, దుబ్బ నర్సింహా, సిపతి స్వామి, సరగండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ దరఖాస్తులపై కేంద్రం జీఎస్టీ విధించొద్దని నిరసన

నవతెలంగాణ-చిట్యాల

నిరుద్యోగులపై పన్ను భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తూ సెంటర్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శులు జిట్ట రమేశ్,వడ్డగాని మహేశ్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై పన్నులభారాలు మోపడం తగదన్నారు. ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జీఎస్టీని వసూలుచేయడాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం మాని దరఖాస్తులపై భారం వేయడం దుర్మార్గమన్నారు.అగ్నివీర్‌తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తుఫారాలపై 18శాతం జీఎస్టీ వసూలు చేస్తుందన్నారు.లేనిపక్షంలో పెద్దఎత్తున నిరుద్యోగులు అందరితో కలిసి ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు అవిశెట్టి కిరణ్, జిట్టా సురేష్, జోగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సామిడి లింగారెడ్డి,కొంతం ప్రభాకర్‌రెడ్డి,బోనకుర్తి హరికృష్ణ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాట్లాడుతూ ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు.అనంతరం ఆకుల ఇంద్రసేనారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, చెన్నోజు విజయచారి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊదరి స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో దొంగ నోట్ల కలకలం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్,నారాయణపురం మండలకేంద్రాలలో దొంగనోట్ల చలామణి జోరుగా జరుగుతుందని గురువారం ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. రూ.500,రూ.100 దొంగ నోట్లు రావడంతో తిరస్కరించిన వ్యాపారులు పోలీసులకు సమాచారం అందివడంతో దొంగ నోట్లల వ్యవహారం బయటపడింది.500,100 రూపాయలు నోట్లను సరిగా చూసి తీసుకోవాలని తెలిపారు.

నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు

నవ తెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ బ్యాంక్ విలీనం అవుతున్నాయని నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సిద్దార్థ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నేరేడుచర్ల లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల విలీనంలో భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతికపరంగా మార్పుల కోసం ఈనెల 28 నుండి 30 వరకు బ్యాంకు సేవలను నిలిపివేయునట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు జరుగుతుందన్నారు.ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు 9 రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుకు సంబంధించి ఖాతాదారులకు ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకులో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,క్యాషియర్ వెంకటేశ్వర్లు,ఆఫీస్ అటెండ్ వై సైదులు తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి భాగ్యమ్మకు నివాళులు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నల్లగొండ-ఖమ్మం-వరంగల్-జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి భాగ్యమ్మ గురువారం మృతి చెందారు. భాగ్యమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి తెలియజేశారు.

ఉత్సాహంగా గిరిప్రదర్శన

- హాజరైన ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా చేపట్టే గిరిప్రదక్షిణ గురువారం ఉత్సాహంగా కొనసాగింది. ఉదయం ఐదున్నర గంటలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణ ప్రారంభించారు ప్రదక్షిణ అనంతరం లక్ష్మీనరసింహస్వామిని వారు వేర్వేరుగా దర్శించుకున్నారు.ఆలయ ఈవో భాస్కర్‌రావు వారికి ఆశీర్వచనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలకేంద్రానికి చెందిన గట్టు అశోక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోయిన లారీ డ్రైవర్ గట్టు అశోక్‌ను గురువారం బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు బీసుచందర్‌గౌడ్,పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డిలతో పాటు పార్టీ నాయకులు పరామర్శించారు.అశోక్ కుటుంబానికి కెహెచ్‌ఆర్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరే భిక్షపతి, కోరే వెంకన్న, నాతిరాజు, లోడి మధు, అబ్బ సాయిలు, పొన్నగని జహంగీర్‌గౌడ్, సోలిపురం ఉపేందర్ రెడ్డి, ఎలిమినేటి ఎలేందర్, కొమ్మ రాజుల శ్రీను,పరుశరాములు, నవీన్, గట్టుశంకర్, నాతి మల్లికార్జున్, ఎండి.హైమద్,రాజు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రానికి చెందిన బీరవెల్లి నరసయ్య తండ్రి శ్రీశైలం అప్పుల బాధకు తట్టుకోలేక తేదీ 22 డిసెంబర్ 2024 రోజున ఉదయం సుమారు 03 గంటల సమయంలో తన ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. విషయాన్ని గమనించిన తన భార్య సత్యవతి వెంటనే 108 అంబులెన్స్‌లో సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం బిరవెల్లి నర్సయ్య మృతి చెందాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- రైతన్నలకు సేవ చేయాలని ఆకాంక్షతో పనిచేస్తున్నాం
- రైతుల కోసం రూ. 54 వేల కోట్లు ఖర్చు చేశాం
- పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్,
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రైతుల సంక్షేమం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతన్నలకు సేవ చేయాలని ఆకాంక్షతో పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం సైదాపురం, అంజనాపురి కాలనీలో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని, గోదామును బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి లకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నూటికి ఎనభై శాతం వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం ఆలేరు నియోజకవర్గం అన్నారు.దానికి కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ఇక్కడ ఉన్న ఎనిమిది బ్యాంకుల చైర్మెన్ల పట్టుదలతో తోటి రైతులకు ఏమైనా చేయాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేయాలని, మా హయాంలోనే రైతులకు పెద్దపీట వేసి, అన్ని విధాల రైతన్నలకు తోడుగా ఉంటామన్నారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది, రైతు బాగుంటేనే అన్ని విధాల అభివృద్ధి ముందుకు సాగుతుందని తెలిపారు.గోదావరి జిల్లాలతో ఇప్పటికే నియోజకవర్గంలో 120 చెరువులను నింపినామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు రూ.54 వేల కోట్ల లబ్దిజరిగిందని, సంక్రాంతి నుండి రైతు భరోసా రైతులకు కానుకగా అందజేస్తామన్నారు. సన్న వడ్ల వేస్తే రైతులకు ఎకరానికి రూ.12 వేలు లబ్ది చేకూరిందని, వ్యవసాయ యాత్రికరణ పథకం పునరుద్ధరణ చేస్తామన్నారు.ఎలక్షన్ల అప్పుడే పార్టీలు ఉండాలని అప్పుడే పోటాపోటీగా తలపడి గెలుపోటములు తెలుసుకోవాలన్నారు. ముదిరాజ్ సోదరులు ఆర్థికంగా బలంగా ఉండాలని, చేప పిల్లల పంపిణీ కూడా దాదాపు పూర్తి చేశామని తెలిఆపరు. 15 రోజుల్లో 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ, వానకాలం సీజన్‌లో 8.84 లక్షల మంది రైతులు నుంచి 10.903 కోట్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్ అందిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ కటుబత్తిని ఆంజనేయులు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల రాంరెడ్డి,కవిడె మహేందర్, కానుగు బాలరాజు గౌడ్, కళ్లెం జహంగీర్ గౌడ్, శిఖ అరవింద్ గౌడ్, కల్నే భాస్కర్, దుంబాల వెంకట్‌రెడ్డి, పుప్పాల నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కాటం రాజు, కౌన్సిలర్లు ముక్కర్ల మల్లేష్ యాదవ్, బూడిద సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెను విరమింపజేయాలి

- బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



గత 18 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం విరమింపజేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఇప్పటికే కేజీబీవీ స్కూళ్ల మూతపడి విద్యార్థులు అయోమయంలో వున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు విషయమై ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. దాంతో పాటు మండల రిసోర్స్ కార్యాలయంలో పనిచేసి ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, సీఆర్పిలు సమ్మెలో వుండడంతో మధ్యాన్న భోజన ఏజెన్సీల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం చొరవ చూపి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలకు పిలవాలని కోరారు. ఉద్యోగుల రేగులరైజేషన్ చేయాలని,కనీస వేతనం అమలు పరచాలని, ఆరోగ్య భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు శ్రీను, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల 15వ మండల పడిపూజ

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలకేంద్రంలోని శ్రీ సాయిమణికంఠ ఆలయంలో గురువారం 15వ మండల పడిపూజ మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మహోత్సవంలో పాల్గొని అయ్యప్పస్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.